క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన న్యాయవాదులు



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న న్యాయవాదులు

జగిత్యాలజోన్‌: జగిత్యాల బార్‌ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు కోర్టుకు సంబంధించిన సమస్యలపై జిల్లా కలెక్టర్‌ సత్యప్రసాద్‌ను శుక్రవారం కలిశారు. జిల్లాకు ఫ్యామిలీ కోర్టు మంజూరైనందున కోర్టు చాంబర్‌ నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షుడు డబ్బు లక్ష్మారెడ్డి, సీనియర్‌ న్యాయవాది బండ భాస్కర్‌రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఉద్యోగుల శ్రేయస్సు కోసం పోరాటం



సభ్యత్వం ఇస్తున్న టీఎన్జీవో నాయకులు

జగిత్యాల: ఉద్యోగుల శ్రేయస్సు కోసం టీఎన్జీవోల సంఘం ఎప్పుడూ పనిచేస్తుందని జిల్లా అధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పశుసంవర్ధక శాఖలో టీఎన్జీవోల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్‌ డీఏలు, నూతన పీఆర్సీ, సీపీఎస్‌ రద్దు వంటి అంశాలపై ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామన్నారు. టీఎన్జీవో ఉపాధ్యక్షుడు రవీందర్‌, కోశాధికారి సాహెదబు, వెటర్నియన్స్‌ అసోసియేషన్‌ జిల్లా అధ్యక్షుడు పూర్ణచందర్‌, గణేశ్‌, ఆనంద్‌, రాజ్‌కుమార్‌, మదన్‌మోహన్‌, రాజేశ్‌ పాల్గొన్నారు.

పశుగణన పకడ్బందీగా చేపట్టాలి



మాట్లాడుతున్న మనోహర్‌

జగిత్యాల: పశుగణన పకడ్బందీగా చేపట్టాలని పశుసంవర్ధక శాఖ అధికారి మనోహర్‌ అన్నారు. జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో పశువైద్యాధికారులు, వెటర్నరి అసిస్టెంట్‌ సర్జన్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అవగాహన కల్పించి ఒక్క పశువు మిస్‌ కాకుండా గణన చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, వెటర్నరి సర్జన్స్‌ పాల్గొన్నారు.

గురుకులాల అభివృద్ధికి కృషి



అధికారులతో మాట్లాడుతున్న చైర్మన్‌

మెట్‌పల్లిరూరల్‌: గురుకులాల అభివృద్ధికి కాంగ్రెస్‌ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ కూన గోవర్ధన్‌ అన్నారు. పెద్దాపూర్‌ గురుకుల పాఠశాలను శుక్రవారం సందర్శించి, విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన పై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కార్యక్రమంలో నాయకులు కుతుబొద్దీన్‌ పాషా, మారుతి, గంగాధర్‌, భరత్‌, పవన్‌ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీని సస్పెండ్‌ చేయాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

జగిత్యాలటౌన్‌: రాహుల్‌గాంధీ ప్రతిపక్ష నేతగా అనర్హుడని అతన్ని వెంటనే సస్పెండ్‌ చేయాలని భారత్‌ సురక్షా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసీఎస్‌ రాజు డిమాండ్‌ చేశారు. బీజేపీ ఎంపీలను గాయపరచడంపై శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో జగిత్యాల తహసీల్‌ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అక్కినపెల్లి కాశీనాథం, నరేందుల శ్రీనివాస్‌, భూమన్న, ఎడమల వెంకట్‌రెడ్డి, బాలన్న, బోగ దేవన్న, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి జాతర



కథలాపూర్‌: మండలకేంద్రంలో గుంటు పెరమాండ్ల స్వామి ఆలయం ఆవరణలో శుక్రవారం అయ్యప్పస్వామి జాతర ఘనంగా నిర్వహించారు. స్వామివారి పేరిట పూజలు, భజనలు, అభిషేకాలు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అయ్యప్పస్వామి నామస్మరణం మార్మోగింది.
మల్యాల: మండల కేంద్రంలోని శ్రీహరిహర పుత్ర అయ్యప్ప స్వామి క్షేత్ర వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.

గంగా గౌరీ శంకరుల కల్యాణం



ఇబ్రహీంపట్నం: మండలంలోని ఎర్దండి గోదావరి వద్ద గంగామాత ఆలయంలో శుక్రవారం గంగాగౌరీ శంకరుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ ప్రసాద్‌, డిప్యూటీ తహసీల్దార్‌ ప్రసాద్‌, కాంగ్రెస్‌ నాయకులు జువ్వాడి కృష్ణారావు, ఈవో విక్రమ్‌గౌడ్‌, సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి బోనాలు



కోరుట్ల: పట్టణంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గంగమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. తాళ్ల చెరువులో ఉన్న గంగమ్మ ఆలయ జాతర ఉత్సవాల సందర్భంగా గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలు బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలపై నిరసన



జగిత్యాలలో నిరసన తెలుపుతున్న నాయకులు



రాయికల్‌లో..



ధర్మపురిలో అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం

జగిత్యాలటౌన్‌/ధర్మపురి/రాయికల్‌/మల్యాల/కథలాపూర్‌/మెట్‌పల్లి: కేంద్ర మంత్రి అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ అనుచిత వ్యాఖ్యలు చేయడం పట్ల నిరసనగా శుక్రవారం నాయకులు పలుచోట్ల నిరసన వ్యక్తం చేశారు. జగిత్యాల తహసీల్‌ చౌరస్తాలో అంబేడ్కర్‌ విగ్రహానికి ధర్మసమాజ్‌ పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు.కేబినెట్‌ నుంచి బర్తరఫ్‌ చేయాలని డిమాండ్‌ చేశారు. రాయికల్‌లో అంబేడ్కర్‌ విగ్రహం ఎదుట యువజన కాంగ్రెస్‌ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. మెట్‌పల్లి మండలం వేంపేటలో మాల మహనాడు నాయకులు అమిత్‌షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్మపురిలో దళిత నాయకులు అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేశారు. మల్యాల బ్లాక్‌ చౌరస్తాలోని అంబేడ్కర్‌ విగ్రహానికి దళిత నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమాల్లో డీఎస్పీ నాయకులు, దళిత సంఘాల నాయకులు, యూత్‌ కాంగ్రెస్‌ నాయకులు పాల్గొన్నారు.

వాగ్దానాలు నెరవేర్చలేకనే అక్రమ కేసులు



మాట్లాడుతున్న డీసీఎంఎస్‌ చైర్మన్‌ శ్రీకాంత్‌రెడ్డి

ధర్మపురి: ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేకనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఉమ్మడి జిల్లా డీసీఎమ్మెస్‌ చైర్మన్‌ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ధర్మపురిలో మాట్లాడారు. పరిపాలనా అనుభవం లేక ముఖ్యమంత్రి ప్రజలకు అనేక వాగ్దానాలను ఇచ్చారని, ఆరు గ్యారంటీల్లో ఉచిన బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. గ్యారంటీలను కప్పిపుచ్చుకోవడం కోసం కేటీఆర్‌పై కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్‌ఎస్‌ నాయకులపై కేసులు పెడితే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్‌ అయ్యోరి రాజేశ్‌, కౌన్సిలర్లు తరాల కార్తీక్‌, వేణుగోపాల్‌, అశోక్‌, నాయకులు ఆకుల రాజేశ్‌, ఒడ్నాల మల్లేశం, చిలువేరు శ్యామ్‌, అనంతుల లక్ష్మణ్‌, వేముల నరేశ్‌ తదితరులున్నారు.

కేటీఆర్‌పై పెట్టిన కేసు ఉపసంహరించుకోవాలి

ఇబ్రహీంపట్నం: బీఆర్‌ఎస్‌పార్టీ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కేటీఆర్‌పై పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్‌ఎస్‌ పార్టీ మండల అధ్యక్షుడు ఎలాల దశరథ్‌ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను మానుకొని, ప్రజలకిచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నేమూరి సత్యనారాయణ, మాజీ వైస్‌ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, మాజీ కోఆప్షన్‌ సభ్యులు ఎలేటి చిన్నారెడ్డి, మండల యూత్‌ అధ్యక్షుడు నేమూరి నరేష్‌, నాయకులు పాల్గొన్నారు.

'అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలి'

ఇబ్రహీంపట్నం : పార్లమెంట్‌లో అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఇబ్రహీంపట్నంలో తహసీల్దార్‌ ప్రసాద్‌కు పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందించి మాట్లాడారు. ప్రతిపక్ష నేత రాహుల్‌ గాంధీ పై దాడికి పాల్పడి ఎఫ్‌ఐఆర్‌ నమోదు చేసిన బీజేపీ వైఖరిని ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్‌ కమిటీ చైర్మన్‌ బోరిగం రాజు, వైస్‌ చైర్మన్‌ ఎలాల వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్‌ నాయకులు పాల్గొన్నారు.

క్షయ నివారణ ప్రతీ ఒక్కరి బాధ్యత

పెగడపల్లి: క్షయ వ్యాధి నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డాక్టర్‌ నరేశ్‌ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ బాధితులకు టీబీ అలర్ట్‌ ఇండియా, ఇంపాక్ట్‌ ఇండియా ఆధ్వర్యంలో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా క్షయవ్యాధి లక్షణాలు, నివారణ, గ్రామాల్లో చేపట్టనున్న తగిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టీబీ అలర్టు ఇండియా జిల్లా బాధ్యులు అనిల్‌, శ్రీనివాస్‌, ఎస్టీఎస్‌ మహేశ్‌, సీహెచ్‌వో మహేందర్‌రెడ్డి, హెల్త్‌ అసిస్టెంట్లు శ్రీకాంత్‌ రెడ్డి, వెంకటరమణ, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



విద్యార్థిని సన్మానిస్తున్న గ్రామస్తులు

కథలాపూర్‌: మండలకేంద్రంలోని కళాధార పబ్లిక్‌ స్కూల్‌కు చెందిన విద్యార్థులు కుల నందన్‌, రామ్‌ చరణ్‌ సీఎం కప్‌ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం కమలాకర్‌, పీఈటీ అజయ్‌ తెలిపారు. విద్యార్థులను పాఠశాల చైర్మన్‌ గడ్డం భూమారెడ్డి, ఆర్గనైజర్‌ దివాకర్‌రెడ్డి అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు అల్లీపూర్‌ విద్యార్థులు..

రాయికల్‌: మండలంలోని అల్లీపూర్‌ని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల విద్యార్థిని టి.అనూష షార్ట్‌పుట్‌ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పీడీ కృష్ణప్రసాద్‌ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినిని హెచ్‌ఎం శ్రీనివాస్‌, కార్యదర్శి శేఖర్‌ అభినందించారు.

ధర్మపురి: సీఎం కప్‌ పోటీల్లో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడల్లో గెలుపొంది బత్తిని అరుణ్‌, అక్షర అనే విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంఠ విదార్థులను హెచ్‌ఎం శ్రీనివాస్‌, పీఈటీ స్వప్న, ఉపాధ్యాయులు అభినందించారు.

సారంగాపూర్‌: సీఎం కప్‌ 2024 క్రీడల్లో రాష్ట్రస్థాయిలో కిక్‌బాక్సింగ్‌, బ్యాడ్మింటిన్‌ క్రీడలకు ఎంపికైన రేచపల్లి విద్యార్థిని సందుపట్ల శ్రీప్రజ్ఞను గ్రామ యువకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు బేర మహేష్‌, బాస మల్లన్న, దీటి సురేష్‌, చక్రపు రాజు, పూరెల్ల శ్రీనివాస్‌, తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయికి ఇద్దరు విద్యార్థినులు ఎంపిక

సీఎం కప్‌ 2024 క్రీడల్లో సారంగాపూర్‌ కస్తూర్బా విద్యాలయం విద్యార్థినులు సేకుట సుప్రియ, దాసరి నిత్య కిక్‌బాక్సింగ్‌ పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంపై కేజీబీవీ ప్రత్యేకాధికారి వీణ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల అర్ధనగ్న నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు

జగిత్యాలటౌన్‌: సమగ్ర శిక్ష అభియాన్‌ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని దళిత సమాజ్‌ పార్టీ నాయకుడు తిరుపతి డిమాండ్‌ చేశారు. సమగ్ర శిక్షా అభియాన్‌ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక దీక్షకు శుక్రవారం డీఎస్పీ నాయకులు సంఘీభావం తెలిపారు. అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాయకులు తిరుపతి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్‌ చేసి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎస్‌ఏ జిల్లా అధ్యక్షుడు బర్ల నారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• మాల సంఘ భవనం ప్రారంభం

కోరుట్ల రూరల్‌: మండలంలోని సంగెంలో నూతనంగా నిర్మించిన మాల సంఘ భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. గ్రామస్థులందరికి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌ రావు, కాంగ్రెస్‌ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు, నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

• లఘు చిత్రం షూటింగ్‌

కోరుట్ల: పట్టణంలోని కల్లూర్‌ రోడ్‌లో భారత్‌ లఘు చిత్ర షూటింగ్‌ను శుక్రవారం ప్రారంభించారు. రాజ్‌ ఫోక్‌ మ్యూజిక్‌ ఛానెల్‌ క్రియేషన్‌లో దర్శకుడు రాజ్‌ చరణ్‌ నేతృత్వంలో నిర్మితమయ్యే చిత్ర షూటింగ్‌ను బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి శికారి గోపి కృష్ణ క్లాప్‌ కొట్టి ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్‌ దర్శకుడు ముత్యాల నరేశ్‌, తుమ్మనపెల్లి రాజేంద్ర ప్రసాద్‌, జ్ఞానేశ్వర్‌, నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

• రేకులపల్లి లిఫ్ట్‌ ఇరిగేషన్‌ పథకానికి ట్రాన్స్‌ఫార్మర్‌ బిగింపు

సారంగాపూర్‌: బీర్‌పూర్‌ మండలం రేకులపల్లిలో ఏర్పాటు చేసిన లిఫ్ట్‌ ఇరిగేషన్‌ (ఎత్తిపోతల పథకానికి) శుక్రవారం అధికారులు 500 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ బిగించారు. ఇంతకుముందు విద్యుత్‌ ట్రాన్స్‌ఫార్మర్‌ కాలిపోవడంతో యాసంగి పంటల సాగుకు ఇబ్బంది అవుతుందని రైతులు ఇటీవల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసి సమస్య విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ అటు నీటిపారుదల శాఖ అధికారులు, విద్యుత్తు అధికారులతో మాట్లాడి ట్రాన్స్‌ఫార్మర్‌ బిగించారు. దీంతో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి, అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

• గణిత అధ్యయనంతోనే సమస్యల సాధన

రాయికల్‌: సమస్యల సాధన గణిత అధ్యయనంతోనే సాధ్యమని హెచ్‌ఎం కాపు శ్రీనివాస్‌ అన్నారు. భారతీయ గణిత శాస్త్రవేత్త రామానుజ జయంతి సందర్భంగా శుక్రవారం జెడ్పీహెచ్‌ఎస్‌ పాఠశాలలో గణిత శాస్త్ర అంశాలపై ప్రదర్శన నిర్వహించారు. గణితం సులభతరం చేసే వివిధ అంశాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుండేటి తరంగిని, సీఎం శర్మ, రాజేశం, పద్మ, ప్రశాంత్‌, రాజిరెడ్డి పాల్గొన్నారు.

• బాలపల్లిలో ఉచిత వైద్య శిబిరం

జగిత్యాలరూరల్‌: మండలంలోని బాలపల్లి గ్రామంలో శుక్రవారం కరీంనగర్‌ మెడికవర్‌ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 120 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్‌ శ్రీనివాస్‌, గుర్రం కిరణ్‌, రెడ్డి సంఘం అధ్యక్షుడు పడిగెల ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌ భూపతిరెడ్డి, మెడికవర్‌ మార్కెటింగ్‌ మేనేజర్‌ కోట కరుణాకర్‌, తదితరులు పాల్గొన్నారు.

• అంగన్‌వాడీ టీచర్లకు పోషణ యాప్‌పై శిక్షణ

రాయికల్‌:పట్టణంలో అంగన్‌వాడీ టీచర్లకు శుక్రవారం పోషణ ట్రాకర్‌ యాప్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సీడీపీవో మమత మాట్లాడుతూ 7 నెలల నుంచి 3 ఏళ్ల పిల్లలందరికీ ఆధార్‌ వెరిఫికేషన్‌, మొబైల్‌ వెరిఫికేషన్‌, ఫేస్‌ కాప్చర్‌, ఈకేవైసీ అందరికీ చేయాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్‌ పద్మావతి, పోషణ అభియాన్‌ కో–ఆర్డినేటర్‌ లక్ష్మణ్‌, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

• పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్‌: అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారాన్ని గర్భిణులు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్‌ సీడీపీవో మమత అన్నారు. శుక్రవారం ఒడ్డెలింగాపూర్‌ అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్‌ ఆఫీసర్‌ డాక్టర్‌ సతీశ్‌, సూపర్‌వైజర్‌ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్‌ గంగజల పాల్గొన్నారు.

• యాదవుల సంఘటితమే లక్ష్యం

జగిత్యాలరూరల్‌: జిల్లా వ్యాప్తంగా యాదవుల సంఘటితమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని యాదవ సంఘం అడ్‌హక్‌ కమిటీ జిల్లా అధ్యక్షుడు గన్నవేని మల్లేశ్‌యాదవ్‌ అన్నారు. మండలంలోని సంగంపల్లి, హబ్సీపూర్‌ గ్రామాల్లో శుక్రవారం సంఘం సభ్యులలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. యాదవుల సమస్యలు, యాదవుల ఐక్యత బలోపేతానికి జిల్లాలో సభ్యత్వ నమోదు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ముఖ్య సలహాదారుడు కొల్ముల రమణయాదవ్‌, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిర్రం ప్రకాశ్‌యాదవ్‌, మండల ఇన్‌చార్జి బైరి మల్లేశ్‌యాదవ్‌, కడ మహేశ్‌, బొడ్డు మహేశ్‌యాదవ్‌ పాల్గొన్నారు.

• పెయింటర్స్‌ యూనియన్‌ బైక్‌ ర్యాలీ

కోరుట్ల: పట్టణంలో పేయింటర్స్‌ యూనియన్‌ ఆధ్వర్యంలో శుక్రవారం బైక్‌ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో ఇతర రాష్ట్రాలకు చెందిన పెయింటర్స్‌ వచ్చి పనులు చేస్తుండటంతో తాము ఉపాధ/కోల్పోతున్నామని, దీంతో పెయింటర్లు దుబాయ్‌, ఇతర రాష్ట్రాలకు ఉపాధి కోసం వెళ్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి తమకు సరైన ఉపాధి కల్పించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు అడ్లపాటి గంగాధర్‌, ఉపాద్యక్షుడు ప్రేమ్‌ సాగర్‌, సభ్యులు పాల్గొన్నారు.

• పోలీస్‌స్టేషన్‌కు బైకుల తరలింపు

మల్యాల: మండల కేంద్రంలోని అడ్డరోడ్డులోని బస్టాండ్‌లో ద్విచక్ర వాహనాలు పార్కింగ్‌ చేస్తుండడంతో నిలబడేందుకు స్థలం కరువై ప్రయాణికులు రోడ్డుపై నిలబడుతుండడంతో శుక్రవారం ఎస్సై నరేశ్‌కుమార్‌ స్పందించారు. బస్టాప్‌లో పార్కింగ్‌ చేసిన 8 బైక్‌లను మల్యాల పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బస్టాపులో బైక్‌లు పార్కింగ్‌ చేయకుండా, బారికేడ్లు ఏర్పాటు చేశారు. బైకులు పార్కింగ్‌ చేయకుండా ఎస్సై చర్యలు తీసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

• వాల్మీకి ఆవాసానికి విరాళం

జగిత్యాలటౌన్‌: పట్టణంలోని వాల్మీకి ఆవాసం నూతన భవన నిర్మాణానికి భాగ్యరాజ్‌ ఫంక్షన్‌హాల్‌ యజమాని మూలాసపు రాజన్న శుక్రవారం రూ.51,000 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ వాల్మీకి ఆవాసం సేవలు అభినందనీయమని, భవిష్యత్తులో కూడా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆవాసం అధ్యక్ష,కార్యదర్శులు జిడిగె పురుషోత్తం, మదన్‌మోహన్‌రావు, సభ్యులు, వాకర్స్‌ అసోసియేషన్‌ సభ్యులు పాల్గొన్నారు.

• బాధ్యతలు స్వీకరణ

జగిత్యాలక్రైం: జగిత్యాల అసిస్టెంట్‌ మోటర్‌ వెహికిల్‌ ఇన్‌స్పెక్టర్‌గా షేక్‌ రియాజ్‌ నియామకం కాగా, శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

• ఎల్‌ఐసీ ఏజెంట్స్‌ ఆవిర్భావ దినోత్సవం

జగిత్యాలజోన్‌: జిల్లా కేంద్రంలోని ఎల్‌ఐసీ కార్యాలయంలో శుక్రవారం ఎల్‌ఐసీ ఏజెంట్స్‌ ఆర్గనైజేషన్‌ ఆఫ్‌ ఇండియా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆమంద్‌ రాజ్‌కుమార్‌, సంఘ ప్రధాన కార్యదర్శి రేగొండ లక్ష్మీకాంతం, అడ్వైజర్లు ఎన్‌.గంగారెడ్డి, చుక్క గంగారెడ్డి పాల్గొన్నారు.

• అన్యమత ప్రచారంపై ఫిర్యాదు

ధర్మపురి: అన్యమత ప్రచారం చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేశారు. మండలంలోని రాయపట్నంలో క్రిస్టియన్‌ వాళ్లు లేకున్నప్పటికీ అక్కడ మత ప్రచారం కోసం శుక్రవారం మంచిర్యాలకు చెందిన కొందరు గ్రామానికి చేరుకొని బహిరంగ సభ కోసం పోస్టర్లను ఆవిష్కరించారు. విషయం తెలిసిన గ్రామస్తులు, వీహెచ్‌పీ నాయకులు బహిరంగ సభ నిర్వహించవద్దని తహసీల్దార్‌, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్‌ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

• ఇందిరమ్మ మహిళా శక్తి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్‌: ఇందిరమ్మ మహిళా శక్తి పథకంలో భాగంగా మండలంలోని మైనార్టీ మహిళలు కుట్టు మిషన్ల కోసం ఈనెల 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని యూత్‌ కాంగ్రెస్‌ జిల్లా జనరల్‌ సెక్రటరీ మహ్మద్‌ షాకీర్‌ శుక్రవారం తెలిపారు.

సమాచారం..

• నేడు విద్యుత్‌ సరఫరా నిలిపివేత

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోధూర్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సతీష్‌ తెలిపారు.
మల్యాల: మండలంలోని తాటిపల్లి 33/11కేవీ విద్యుత్‌ సబ్‌స్టేషన్‌ పరిధిలోని గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు విద్యుత్‌ నిలిపివేయనున్నట్లు విద్యుత్‌ ఏఈ డి.దయానంద్‌ తెలిపారు.

క్విజ్‌ పోటీలతో విద్యార్థుల ప్రతిభ వెలికితీత

కథలాపూర్‌: క్విజ్‌ పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికితీయవచ్చని ఎంఈవో లోకిని శ్రీనివాస్‌ అన్నారు. బాల మేథ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని చింతకుంట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు క్విజ్‌ పోటీలు నిర్వహించారు. పోటీలో ఊట్‌పెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. సిరికొండ స్కూల్‌ కాంప్లెక్స్‌ స్థాయి క్విజ్‌ పోటీలో బొమ్మెన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, అంబారిపేట స్కూల్‌ కాంప్లెక్స్‌ స్థాయి పోటీల్లో తాండ్ర్యాల పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి సాధించారు. వీరికి బహుమతులతోపాటు ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్‌ హెచ్‌ఎం అర్జున్‌, కిషన్‌ రావు, రాజయ్య, హెచ్‌ఎం సుధాకర్‌, శ్రీనివాస్‌రెడ్డి, అంబటి రవి, పరమేశ్వర్‌, వసంత, రవికుమార్‌, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల: మైనార్టీ కార్పొరేషన్‌ ద్వారా అమలు చేస్తున్న ఉచిత జనరల్‌ డ్యూటీ అసిస్టెంట్‌ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మైనార్టీ సంక్షేమాధికారి ఆర్‌ఎస్‌ చిత్రు తెలిపారు. జిల్లాలోని కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్‌లలో నిరుద్యోగ మైనార్టీ యువతీ, యువకులకు ఉచిత జనరల్‌ డ్యూటీ అసిస్టెంట్‌ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి గల వారు ఈనెల 31లోపు మైనార్టీ సంక్షేమ శాఖ జగిత్యాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రీప్రైమరీ టీచర్‌ ట్రైనింగ్‌ కోర్సు, అకౌంట్‌ అసిస్టెంట్‌ కోర్సుల్లో సైతం ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ ఉపాధ్యాయుడి పుస్తకానికి గుర్తింపు

ధర్మపురి: ప్రభుత్వ ఉపాధ్యాయుడు తాను రాసిన పుస్తకాన్ని ప్రచురించగా తెలుగు సాహిత్య అకాడమీ వారు ఆ పుస్తకానికి ప్రత్యేక హోదా కల్పించారు. ధర్మపురికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గొల్లపల్లి గణేశ్‌ తాను రాసిన అంతర్జాలంలో తెలుగు భాషా సాహిత్యాలు అనే పుస్తకాన్ని ప్రచురించారు. పుస్తకానికి మంచి ఆదరణ లభించగా, తెలుగు సాహిత్య అకాడమీ వారు ఈ పుస్తకాన్ని 37వ, హైదరాబాద్‌ బుక్‌ ఫెయిర్‌లో అకాడమీ వారి 350 నెంబర్‌ స్టాల్‌లో అందుబాటులో ఉంచడంపై పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

క్రీడా ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్‌ పోటీలు



విజేతలతో బల్దియా చైర్‌పర్సన్‌ జ్యోతి

జగిత్యాలటౌన్‌: గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్‌ క్రీడా పోటీలను నిర్వహిస్తోందని బల్దియా చైర్‌పర్సన్‌ అడువాల జ్యోతి అన్నారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీస్టేడియంలో శుక్రవారం నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ సమానంగా రాణించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి రవికుమార్‌, క్రీడల కార్యదర్శి లక్ష్మీరాంనాయక్‌, పెటా జిల్లా అధ్యక్షుడు పడాల విశ్వప్రసాద్‌, పీఈటీలు పాల్గొన్నారు.